ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.10.2023 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. త్వరలో విడుదల కానున్న బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతుందని ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఈరోజు విశ్వాసం వ్యక్తం చేశారు.
2. చెరుకు రైతులకు ప్రయోజనం కలిగే విధంగా మొలాసెస్ పై జిఎస్టిని 28 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ GST మండలి నిర్ణయం తీసుకుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.
3. జనగామ జిల్లా పాలకుర్తి ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ను 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం వైద్య విధాన పరిషత్ నుండి జీవో జారీ చేసింది.
4. ఆసియా క్రీడల్లో భారత్ ఇంత వరకు 28 బంగారు పతకాలతో సహా 105 పతకాలు గెలుచుకుంది. అంతర్జాతీయ క్రీడా పోటీల్లో భారత్ 100 పతకాల స్థాయి దాటడం ఇది రెండో సారి.

HARISH RAO: _ త్వరలో విడుదల కానున్న బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతుందని ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఈరోజు విశ్వాసం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లాలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం మాటలాడుతూ ఆయన. ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ప్రస్తుతం లబ్ధిదారులకు పింఛన్లు పెంచే విషయమై యోచిస్తున్నారని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజలకి ఉన్న విశ్వాసం గురించి చెప్తూ ఆయన కాంగ్రెస్ పార్టీ మాయమాటలు, మోసాలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఏ మాట మీద నిలబడదని, వారు ఇచ్చి హామీలు

ఏనాడు నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ పాలనలో కరువులు, కర్ఫ్యూలు లేవని, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న పది స్థానాల్లోనూ బిఆరెస్ విజయం సాధిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తెలంగాణా రాజకీయ నేపథ్యాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారని అంటూ, తమ పాలన ఉన్న హిమాచల్ ప్రదేశ్ లో పరిస్తితిని గుర్తు చేసుకోవాలని విమర్శించారు. పిటిసి, మంచిర్యాల

**GST COUNCIL MEETING:** ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ జీఎస్టీ కౌన్సిల్ 52వ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరిగింది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాతో మాట్లాడుతు.. జీఎస్టి అప్పిలేట్ ట్రిబ్యునల్, మొలాసిస్, చిరుధాన్యాలపై జీఎస్టికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. మొలాసిస్ పై జీఎస్టిని 28 నుంచి 5 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. 70 శాతం చిరుధాన్యాల ప్యాకెట్లపై ఎలాంటి జీఎస్టి విధించకూడదని, ఒకవేళ వాటిని చిరుధాన్యాలను బ్రాండ్ పేరుతో అమ్మినట్లు అయితే 5 శాతం విధిస్తామని తెలిపారు. ఇక జీఎస్టి అప్పిలేట్ ట్రిబ్యునల్ సవరణల గురించి చెబుతూ... ట్రిబ్యునల్ అధ్యక్షులుగా నియమితులయ్యే వారికి ఇప్పుడున్న 67 ఏళ్ల వయో పరిమితిని 70 ఏళ్లకు పెంచుతున్నట్లు తెలిపారు. ఎక్స్ ట్రా న్యూట్రల్ అల్కహాల్ పై రాష్ట్రాలు పన్ను విధించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. **ఎస్.ఎస్.డి**

**<u>ED</u>**: మాదాపూర్ డ్రగ్స్ కేసులో టాలీవుడ్ నటుడు నవదీప్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీచేసింది. ఈనెల 10న హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. గత నెల నార్కోటిక్ బ్యూరో అధికారులు బెంగళూరుకు చెందిన ముగ్గురు నైజీరియన్లతో పాటు ఒక దర్శకుడిని అరెస్టు చేసి, పలు రకాల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. విచారణ సందర్భంగా నిందితులతో నవదీప్ సంప్రదింపులు జరిపినట్లు

తేలడంతో, ఈడీ నోటీసులు ఇచ్చింది. రామచందర్ అనే వ్యక్తి నుంచి నవదీప్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు సూచనప్రాయంగా తెలిసింది.

పిఎన్

**SATYAVATI RATHOD**: మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఈరోజు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. గత ప్రభుత్వాల హయాంలో ప్రజలు అవకాశాలు లేక అనేక సవాళ్లు ఎదుర్కొన్నారని ఈ ప్రాంతం అభివృద్ధి చెందేది కాదని ఆమె అన్నారు. కురవి మంత్రి స్వస్థలం. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె ఆ ప్రాంతం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 450 కోట్లు కేటాయించారని అందులో 150 కోట్ల రూపాయలను ప్రత్యేకంగా కొరవి మండలానికి కేటాయించారని సత్యవతి రాథోడ్ చెప్పారు.

**పిటిసి, మహబూబాబాద్**

**PM MEETING:** స్వాతంత్ర దినోత్సవం నాడు ఎర్రకోట బురుజులపై నుంచి తాను చేసిన ప్రకటనలను సమీక్షించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో నరేంద్ర మోడీ పేదలకు మధ్య తరగతి వారికి పిల్లని నిర్మాణం కోసం చౌక ధరల్లో పరపతి అందించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి ఈ ప్రకటన అమలుకి అవసరమైన చర్యలను ఆయన సమీక్షించారు ఇళ్లకు సౌర శక్తి సౌకర్యం కల్పిస్తామని చెప్పిన వాగ్దానం విషయంలో కూడా ఆయన ఈరోజు ఏర్పాట్లను సమీక్షించారు.

ఎన్.ఎస్.డి

PATNAM: గతంలో అతి గతి లేని తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా నేడు పారిశ్రామిక జిల్లాగా మారిందని, దేశానికి ఆదర్శవంతమై నిలుస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ

మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. షాబాద్ మండలంలోని హైతాబాద్, మచనపల్లి, మల్లారెడ్డి గూడా గ్రామాల పరిధిలో 8 కోట్ల 65 లక్షల నిధులతో ఎమ్మెల్యే కాలే యాదయ్య, జెడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి, ఎంపీపీ ప్రశాంతి మహేందర్రెడ్డి తదితరులతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గతంలో పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన ప్రాంతాలకు నిలయంగా మారిందని చెప్పారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశానికే దిశ దశ చూయించే విధంగా అభివృద్ధి పథంలో అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని అన్నారు.

పిటిసి రంగారెడ్డి

KISHAN REDDY: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 30 కోట్ల రూపాయల ఖర్చుతో హాస్టల్ లో నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలియజేస్తుంది . ప్రధానమంత్రి అనుసూచి జాతి అభ్యుదయ యోజన పథకం కింద సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలియజేస్తుంది. 500 మంది విద్యార్థులు బాలికలు బాలురకు వేరువేరుగా రెండు హాస్టల్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా 7:30 కోట్ల రూపాయలు విడుదల చేసింది హాస్టల్లో 20050 మంది విద్యార్థులకు వసతి కల్పిస్తారు . కేంద్ర ప్రభుత్వం 100% జరుగుతుంది. ఈ ఏడాది ప్రారంభంలో పర్యటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించినప్పుడు హాస్టల్లో ఆహ్వాన పరిస్థితి చూసి కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్ర కుమార్ కి లేఖ రాశారు 2 హాస్టల్ బిల్డింగ్ల నిర్మాణానికి ఆయన రాశుల లేక స్పందనగా కేంద్ర ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేస్తుంది.

**SUSPENSION:** వరంగల్ లోని నర్మెట్ట పోలీస్ స్టేషన్ లో ఒక భూ వివాదం కేసులో తప్పుడు కేసులు నమోదు చేసినందుకు నర్మెట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ లను నగర పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ సస్పెండ్ చేశారు. బాధితులు గత 30 ఏళ్లుగా భూమిని కలిగి ఉన్నప్పటికీ వారి ప్రత్యర్థులను కాపాడేందుకు నర్మట పోలీస్

అధికారులు తప్పుడు కేసులు వనయించినట్లు తెలుస్తోంది. ఈ భూమి కేవలం ధరణి పోర్టల్ లో మాత్రమే ఉందని అబద్ధం చెప్పి పోలీస్ అధికారులు ప్రత్యర్థులకు తోడ్పడ్డారు అని బాధితులు ఫిర్యాదు చేశారు.

పిటిసి, వరంగల్

JANGAON: జనగామ జిల్లా పాలకుర్తి ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ను 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం వైద్య విధాన పరిషత్ నుండి జీవో జారీ చేసింది. 17 కోట్ల 50 లక్షల కు పరిపాలన అనుమతులు కూడా ఇచ్చింది. త్వరలో ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించాలని జీవోలో ఆదేశించింది. సెప్టెంబర్ 4 న పాలకుర్తి పర్యటనలో ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఇచ్చిన హామీ మేరకు ఆసుపత్రి అప్గ్రేడ్ జీవో జారీ చేశారు.

పిటిసి, జనగాం

WANAPARTHY: కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీనీ నయా రావణ అని సంబోధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు నిరసన కార్యక్రమం, ధర్నా చేపట్టారు. మోదీకి హటావో దేశ్ బచావో బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు.

పిటిసి, వనపర్తి

KTR: రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఈ రోజు కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఇండోర్ స్టేడియం ప్రారంభించారు. అనంతరం కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రశేఖర

రావు కామారెడ్డి నియోజకవర్గం పోటీ చేస్తున్నందున దేశంలోనే ఇప్పటి వరకు ఎవరికీ రాని మెజార్టీని కామరెడ్డి ప్రజలు కే సి ఆర్ కు ఇచ్చి చరిత్ర సృష్టించాలని పిలుపునిచ్చారు.

పిటిసి, కామారెడ్డి

KARIMNAGAR: రానున్న సాధారణ ఎన్నికల కొరకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా బి. గోపి అన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిపి, ఆర్ఓ, నోడల్ అధికారులతొ కలిసి రానున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో నిర్వహించవలసిన విధులు, ఏ విధంగా వ్యవహరించాలో జిల్లా కలెక్టర్ డాః బి. గోపి అధికారులకు దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్బంగా యంసిసి, సీ విజిల్ మరియు యంసియంసి విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

పిటిసి, కరీంనగర్

RAJANNA SIRCILLA: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మాణం జరపకుండా ప్రజల మోసం చేస్తున్నారని, బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. ఎన్నికల కోసం డబుల్ బెడ్ రూమ్ ల పేరిట సర్వే నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పిటిసి, రాజన్న సిరిసిల్లా

YERRABELLI: తెలంగాణ ప్రజల ఆరోగ్యం కోసం ఎల్లవేళలా పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు తో కలిసి ఉచిత మెగా హెల్త్ క్యాంపును మంత్రి ప్రారంభించారు.

పిటిసి, మహబూబాబాద్